(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)
ప్రజావేదిక
PRAJA VEDIKA TELUGU DAILY
బుధవారం 25 మార్చి 2026

# డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కలిసి పని చేయాలి.

## అడిషనల్ డిసిపి ప్రసాదరావు,






నేలకొండపల్లి మార్చి 24 ప్రజా వేదిక న్యూస్
నేలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన డ్రగ్స్ రహిత నేలకొండపల్లి కార్యక్రమాన్ని నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్, ఆధ్వర్యంలో నేలకొండపల్లి శ్రీకర ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా. అడిషనల్ డిసిపి (లా అండ్ ఆర్డర్) జి.





**ప్రసాదరావు, పాల్గొన్నారు.**
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.
డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు.సమాజం నుంచి డ్రగ్స్‌ను పూర్తిగా పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్ వైపు ఎప్పుడూ వెళ్లకూడదని, భవిష్యత్తు కోసం సరైన మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం డ్రగ్స్ నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.




**టీజీ టీం డిసిపి లక్ష్మి,** మాట్లాడుతూ
అలాగే బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని, పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులైతేనే సమాజం సన్మార్గంలో నడుస్తుందని అన్నారు.**ఏసిపి తిరుపతి రెడ్డి,** మాట్లాడుతూ డ్రగ్స్ అనేది శరీరానికి తీవ్ర హాని కలిగించే ప్రమాదకర పదార్థాలు. ఇవి యువతను చెడు మార్గంలోకి నడిపించి, ప్రాణాంతక వ్యసనానికి దారితీస్తాయి. డ్రగ్స్ వాడకం శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు కుటుంబ, సామాజిక జీవితాన్ని నాశనం చేస్తుంది.
.దుష్ప్రభావాలు మెదడు పనితీరు మందగించడం, గుండె సమస్యలు, కాలేయం పాడవ్వడం, క్యాన్సర్ మరియు తీవ్రమైన మానసిక ఆందోళన లేదా నిరాశకు దారితీస్తాయి.డ్రగ్స్ తీసుకోవడం వల్ల బానిసలుగా లేదా వ్యసనంగా మారి, వివిధ కారణాలకు దారితీస్తాయని అన్నారు.
**నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్,** మాట్లాడుతూ, డ్రగ్స్ అనేది ప్రమాదకరమైన మత్తుపదార్థమని డ్రగ్స్ సేవించిన ఒక్కసారి అలవాటు పడితే మరల దాన్ని వదిలి రాలేవరని డ్రగ్స్ సేవించడం వలన అనేకమైన ఇబ్బందులు ఆఖరికి డబ్బు దొరకక దొంగతనాలకు కూడా దారితీస్తుందని సుఖవంతమైన జీవితాన్ని ఆగం చేసుకోవద్దని ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లగాళ్ళ నడవడికల్ని పూర్తిగా గమనిస్తూ ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం నేలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీకర్ ఫంక్షన్ హాలు. మరియు చెన్నారం హై స్కూల్ మరియు మండ్రాజుపల్లి రైతు వేదికలలో అవగాహన ప్రోగ్రాం గురించి నిర్వహించిన కార్యక్రమాలను పూర్తిగావిజయవంతం చేసిన రాజకీయ ప్రముఖులకు విద్యార్థులకుపెద్దలకు మరియు





ప్రజలకు ఎస్సై పి సంతోష్, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (లా అండ్ ఆర్డర్) జి. ప్రసాదరావు,టీజీ టీం డిసిపి లక్ష్మి, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సిఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్, ఎంపీడీవో ఎం ఎర్రయ్య, తాసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంఈఓ చలపతిరావు, ఈవో రాధా, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు,
నెల్లూరి భద్రయ్య, నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వైస్ సర్పంచ్ మద్దినేని మహేష్,చెన్నారం సర్పంచ్ బట్ట పోతుల నాగమణి,రాజేశ్వరపురం సర్పంచ్ దండా రంగయ్య, మోటాపురం సర్పంచ్ ఏలూరి రామారావు, మండ్రాజు పల్లి సర్పంచ్ లావూరి కోటేశ్వరరావు,
చింతనిప్పు సైదులు, బి కిరణ్, ఎం వెంకటేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, జిపిఓ ఎన్ రవి, మరియు వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.